**సాగర్ బోర్ వెల్స్**

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.
సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్
గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి
బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ
ఫోన్ :7981075683, 9652246869

# రాజధాని వార్తలు

## RAJADHANI VARTALU

We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 180, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 శుక్రవారం,15-12-2023

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

## గాజాపై యుద్ధ విరమణకే భారత్ ఓటు



**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** ఇజ్రాయిల్ సైన్యం గాజాలో యుద్ధాన్ని తక్షణమే ఆపివేయాలని భారత్ ఐక్యరాజ్య సమితిలో ఓటు వేసింది. పాలస్తీనాలోని గాజా ప్రాంతం నుంచి హమాస్ దళాలను ఏరివేసే నెపంతో ఇజ్రాయిల్ మూడు నెలల క్రిందట యుద్ధం ప్రకటించింది. ఇప్పటివరకు 18,205 మంది పాలస్తీనీయులు చనిపోగా, మరో 50 వేల మంది గాయాలపాలైయ్యారని గాజ ఆరోగ్య శాఖ తెలిపింది. గాజాలో మానవ సంక్షోభం నెలకొనడంతో ఐక్యరాజ్య సమితి అధికారులు వెంటనే యుద్ధం ఆపాలని ఇజ్రాయిల్ హెచ్చరించారు. 193 దేశాల సభ్యులున్న ఐక్యరాజ్య సమితిలో మూడొంతుల మంది తక్షణమే యుద్ధం ఆపివేయాలన్న తీర్మానానికి అనుగుణంగా ఓటు వేశారు.

## బీజేపీ నూతన ముఖ్యమంత్రులు

**రాజధాని వార్తలు, డెస్క్:**

### మధ్య ప్రదేశ్ సీఎంగా మోహన్ యాదవ్..



భోపాల్ లాల్ పరేడ్ గ్రౌండ్ లో పదవీప్రమాణం చేశారు. ఉపముఖ్యమంత్రులుగా రాజేంద్ర శుక్లా, జగ్దీష్ దేవ్ డా ప్రమాణ స్వీకారం చేశారు. ఓబీసీకి చెందిన మోహన్ యాదవ్ అంతకు ముందు విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. మధ్య ప్రదేశ్ లోని దక్షిణ ఉజ్జయిని నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. రాజేందర్ ప్రసాద్ విద్యాప్రదేశ్ కు చెందిన వివాదాలు లేని బ్రాహ్మణుడు. కాగ, దేవ్ డా ఎస్సీ వర్గానికి ెందిన వారు.

### ఛత్తీస్ ఘడ్ సీఎంగా విష్ణు దియో



బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు

ఛత్తీస్ ఘడ్ ముఖ్యమంత్రిగా విష్ణు దియో సాయి ప్రదవీ ప్రమాణం చేశారు. ఆయన నాలుగు సార్లు ఎంపీగా గెలుపొందారు. రాష్ట్రానికి మూడు సార్లు బీజేపీ చీఫ్ గా ఉన్నారు. ప్రధాని మోడీ సమక్షంలో రాయ్ పూర్ లో ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం బీజేపీ చీఫ్ గా ఉన్న అరుణ సాయి, సంస్థలోని విజయ శర్మలు ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అయితే వారిద్దరి పేర్లను చివరివరకు చెప్పలేదు.

# ఉద్దానం వ్యాధిగ్రస్తుల సమస్యకు శాశ్వత పరిష్కారం

**రాజధాని వార్తలు, అమరావతి:** ఉద్దానం ప్రాంతంలో కళ్లెదుటే కిడ్నీ సమస్య కనిపిస్తున్నా గతంలో ఎవ్వరూ ఎప్పుడూ పరిష్కారం కోసం కనీసం ఆలోచించే సాహసం కూడా చేయని పరిస్థితిలో, ఏకంగా రూ.785 కోట్లు ఖర్చు చేసి మరీ.. ఉద్దానం వ్యాధిగ్రస్తుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించిన జగనన్న ప్రభుత్వం..

ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమస్యకు శాశ్వత పరిష్కారం అందిస్తూ.. పలాసలో డా. వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ %డ% సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్.. వైఎస్సార్ సుజలధార ప్రాజెక్ట్..ప్రారంభోత్సవం..

శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతాన్ని వేధిస్తున్న కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ రూ.700 కోట్ల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తూ, అన్నిరకాల కిడ్నీ చికిత్సలతో పాటు కిడ్నీ వ్యాధిపై పరిశోధనలు చేసేందుకు వీలుగా రూ.85 కోట్ల వ్యయంతో నిర్మించిన డా. వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ %డ% 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను (14.12.2023) లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

**డా. వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ , 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ విశేషాలు..**



ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందించేందుకు మరియు కిడ్నీ వ్యాధులపై పరిశోధనలు చేసేందుకు రూ. 85 కోట్ల వ్యయంతో పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, డయాలసిస్ యూనిట్ల ఏర్పాటు.. మూడు బ్లాకులుగా 4 అంతస్తుల్లో ఆసుపత్రి నిర్మాణం. క్యాజువాలిటీ, రేడియో డయాగ్నోసిస్, పాథాలజీ, మైక్రో బయాలజీ, బయో కెమిస్ట్రీ ల్యాబ్స్, సెంట్రల్ ల్యాబ్స్, నెఫ్రాలజీ, యూరాలజీ, జనరల్ మెడిసిన్, సర్జరీ, డయాలసిస్, పోస్ట్ ఆపరేటివ్/ఐసీయూ, రీసెర్చ్ ల్యాబ్ తో ప్రత్యేక వార్డులు...

సీటీ స్కాన్, 2డీ ఎకో, హై ఎండ్ కలర్ డాప్లర్, మొబైల్ ఎక్స్ రే (డిజిటల్), ధూలియం లేజర్ యూరో డైనమిక్ మిషన్ మొదలగు పరికరాలతో పాటు ఐసీయూ సౌకర్యాలు..

జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, యూరాలజీ, నెఫ్రాలజీ వంటి వివిధ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో ఇప్పటికే 42 స్పెషాలిటీ డాక్టర్ పోస్టులు, 60 స్టాఫ్ నర్సు పోస్టులు, 60 ఇతర సహాయ సిబ్బంది పోస్టుల భర్తీ కార్యక్రమం పూర్తి చేసిన జగనన్న ప్రభుత్వం..

**వైఎస్సార్ సుజలధార ప్రాజెక్ట్**

సిక్కోలు వాసుల చిరకాల వాంఛను నెరవేరుస్తూ ఉద్దానం ప్రాంతంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధులు (క్రానిక్ కిడ్నీ డిసీజెస్) ప్రబలంగా ఉన్న ఏడు మండలాల్లోని అన్ని గ్రామాలకు "వైఎస్సార్ సుజలధార" ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసిన రక్షిత తాగునీటి సరఫరా..

హీర మండలం రిజర్వాయర్ నుండి నీటిని తీసుకుని శుద్ధి చేసి పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల పరిధిలో 7 మండలాల్లోని 807 గ్రామాలకు రక్షిత నీటి సరఫరా..

ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న 6.78 లక్షల జనాభా 2051 నాటికి 7.85 లక్షలకు చేరుతుందన్న అంచనాతో అప్పటి అవసరాలకు కూడా సరిపోయే విధంగా ఒక్కొక్కరికి రోజుకు 100 లీటర్ల చొప్పున నీరు సరఫరా చేసేలా ప్రాజెక్టు రూపకల్పన.. ఇప్పటికే 613 గ్రామాలకు నీటి సరఫరా.. ఈ నెలాఖరుకు మిగిలిన గ్రామాలకు సైతం నీటి సరఫరా...

**ఉద్దానం కిడ్నీ బాధితులకు అండగా జగనన్న ప్రభుత్వం చేపట్టిన చర్యలు..**

గత ప్రభుత్వంలో డయాలసిస్ పేషెంట్లకు కేవలం రూ.2,500 చొప్పున పెన్షన్ ఇస్తే మన జగనన్న ప్రభుత్వం ఏకంగా రూ.10వేలకు పెంచి. ప్రతి నెలా 1వ తేదీన ఠంఛన్ గా లబ్దిదారుల గుమ్మం వద్దనే వాలంటీర్లచే అందజేత.. ఇప్పటికే టెక్కలి, పలాస, సోంపేట, కవిటి, హరిపురం ఆస్పత్రుల్లో 74 మెషీన్లతో డయాలసిస్ సేవలు...

ఇలా వరుసగా 2019-20లో 37,454 సెషన్లు, 2020- 21లో 46,162 సెషన్లు, 2021-22లో 54,520 సెషన్లు, 2022-23లో 55,520 సెషన్లు, 2023-24 లో (అక్టోబర్ నాటికి) 38,513 సెషన్ల చొప్పున కిడ్నీ బాధితులకు డయాలసిస్ సేవలు అందించిన జగనన్న ప్రభుత్వం.. ఇప్పుడు దీనికి అదనంగా మరింత మెరుగైన సేవలు అందించేందుకు కిడ్నీ రీసెర్చ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్.

వైద్య పరీక్షల కోసం ఉద్దానం ప్రాంతంలోని 18 పీహెచ్ సీలు, 5 యూపీహెచ్ సీలు, 6 సీహెచ్ సీలలో సెమీ ఆటో ఎనలైజర్స్. ఎలక్ట్రోలైట్ ఎనలైజర్స్, యూరిన్ ఎనలైజర్స్ ఏర్పాటు.. గత ప్రభుత్వంలో డయాలసిస్ రోగులకు 20 రకాల మందులు మాత్రమే అరకొరగా అందజేస్తే.. ప్రస్తుతం ఇక్కడ ప్రతి ఆస్పత్రిలో 37 రకాల మందులు అందుబాటులో ఉంచిన జగనన్న ప్రభుత్వం..

కొత్త కేసుల గుర్తింపునకు నిరంతరాయంగా కొనసాగుతున్న స్క్రీనింగ్.. వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్ లో పనిచేసే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్ వో) లకు ప్రత్యేక యాప్..

స్క్రీనింగ్ అనంతరం అనుమానిత లక్షణాలున్న వారి నుంచి రక్త నమూనాలు సేకరించి సీరమ్ క్రియాటినిన్ పరీక్షల కోసం సమీపంలోని పీహెచ్ సీలకు తరలింపు

**ఉద్దానం సమస్యలకు సంబంధించి ఏ రకమైన ఇబ్బందులు ఉన్నా జగనన్నకు చెబుదాం 1902 టోల్ ఫ్రీ నంబర్**






Image showing the Lok Sabha pass issued to Sagar Sharma by BJP MP Pratap Simha. Credit: X/@

Following the security breach at the Lok Sabha on Wednesday, MP Danish Ali said that he apprehended the intruder inside the House. He also reported discovering a pass on the intruder, indicating that he was a guest of BJP MP Pratap Simha, who represents Mysuru.

## తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో సోలార్ వెలుగులు

**రాజధాని వార్తలు, డెస్క్:** తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో సోలార్ లైట్లు వెలగబోతున్నాయి. సుమారు 6,490 ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాల్లో సోలార్ కనెక్షన్లు ఇవ్వబోతున్నారు. ఇందుకోసం విద్యాశాఖ అనుమతులిచ్చింది.

జిల్లాపరిషత్, మండల పరిషత్ , మోడల్ స్కూల్స్, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాల్లో సోలార్ ప్యానెళ్లను అమర్చుతారు. ఇందుకోసం 2023-24 సంవత్సరానికి గాను గ్రామీణాభివద్ధి కోసం నాబార్డ్ నుంచి



రూ.289.25 కోట్లను రుణంగా తీసుకుంటోంది. మోడల్, కేంద్రీయ విద్యాలయాల్లో 10 కిలోవాట్లు, జెడ్పీహెచ్, ఎంపీపీ స్కూళ్లలో 5 కిలోవాట్ల సోలార్ జనరేటింగ్ పానెళ్లను అమర్చుతారు. కిలోవాట్ సౌరవిద్యుత్ ఉత్పత్తి చేసేందుకు సుమారు రూ. 1 లక్ష ఖర్చవుతుందని అంచనా వేశారు. పాఠశాలలు ఉపయోగించుకోగా, మిగిలిన విద్యుత్ ను డిస్కంలకు అమ్ముతారు.

బీఆర్ ఎస్ ప్రభుత్వం మన ఊరు- మన బడి కార్యక్రమం నిర్వహించింది. దీనిలో భాగంగా 11 జిల్లాల్లోని 1,521 స్కూళ్లలో 2 కిలోవాట్ల సోలార్ ప్యానెళ్లను రూ. 32 కోట్లతో ఏర్పాటు చేసింది. ప్రస్తుతం అవి 3,072కిలోవాట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నాయి. దీంతో తెలంగాణలో విద్యుత్ బిల్లులు 50 శాతం తగ్గే అవకాశం ఉంది.

Rajadhanivartalu.com



**రైతులకు వార్షిక మొత్తం ఇంకా చెల్లించలేదని గ్రహించడం విడ్డూరంగా ఉంది. రాజధాని అమరావతి నిర్మాణానికి ఇచ్చిన భూములకు ప్రతిఫలంగా అమరావతి రైతులకు గత 8 సంవత్సరాలుగా వారి వార్షికాదాయం చెల్లించారని మీకు తెలుసు. కానీ ఈ సంవత్సరం ఇంకా చెల్లించలేదు. ప్రభుత్వం 2023 ఏప్రిల్ లేదా మే నెలల్లో చెల్లించాల్సి ఉంది. కానీ నేటికీ చెల్లించలేదు. ప్రభుత్వం వీలైనంత త్వరగా చెల్లిస్తానని ఆశిస్తున్నాను.**

**- రాజధాని వార్తలు**

# కొత్త తరం ముఖ్యమంత్రుల సంఖ్య 1960

- **దేశంలో పెరుగుతున్న కొత్త తరం ముఖ్యమంత్రుల సంఖ్య**
- **1960ల్లో పుట్టిన సీఎంలు ఇప్పుడు అధికారంలో 11 మంది!**

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 74 ఏళ్లు నిండుతున్న నేపథ్యంలో దేశంలోని 28 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రుల వయసుపై దృష్టి సారిస్తే...ఆసక్తికర విషయాలు కనిపిస్తాయి. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ఐదు రాష్ట్రాల కొత్త ముఖ్యమంత్రుల్లో నలుగురు ఇప్పటికే ప్రమాణం చేయగా, రాజస్తాన్ బీజేపీ నేత భజన్ లాల్ శర్మ శుక్రవారం ప్రమాణం చేస్తారు. ఈ సందర్భంగా మొత్తం 30 మంది సీఎంల (కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ, పుదుచ్చేరి ముఖ్యమంత్రులతో కలిపి) ఏఏ దశాబ్దాల్లో పుట్టారో చూద్దాం.

దేశంలో స్వాతంత్ర్యం రావడానికి ఒకట్రెండు ఏళ్ల ముందు పుట్టిన ప్రస్తుత ముఖ్యమంత్రులు ఇద్దరే కనిపిస్తారు. పినరయి విజయన్ (కేరళ) 1945లో, నవీన్ పట్నాయక్ (ఒడిశా) 1946లో జన్మించారు. సిద్దరామయ్య (కర్ణాటక) స్వాతంత్ర్యం రావడానికి కొద్దిరోజులు ముందు 1947 ఆగస్ట్ 3న పుట్టారు. వీరితోపాటు 1940 దశకంలో పుట్టిన నాలుగో సీఎం ఇటీవల మిజోరంలో అధికారంలోకి వచ్చిన జడ్పీఎం పార్టీ నేత లాల్దుహొమా. ఆయన 1949 ఫిబ్రవరి 22న పుట్టారు. అంటే 70 ఏళ్లు దాటిన ముఖ్యమంత్రులు దేశంలో ఈ నలుగురు మాత్రమే. స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు దాటిన సమయంలో మనం క్షుణ్ణంగా పరిశీలిస్తే%--% భారతదేశంలో 60 ఏళ్లు లేదా 50 సంవత్సరాలు నిండకుండానే ముఖ్యమంత్రి పదవి చేపడుతున్న నాయకుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని అర్థమౌతోంది. 1980ల్లో పుట్టిన యువ నాయకులు ఇంకా ఎవరూ ఏ రాష్ట్రంలోనూ ముఖ్యమంత్రిగా ఎదగలేదు. తొలి ప్రధాని పండిత నెహ్రూ మరణించిన ఏడేళ్ల తర్వాత అంటే 1970ల్లో పుట్టిన నాయకులు 8 మంది ఇప్పుడు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా ఉన్నారు. పెద్ద తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తన మొదటి పదవీకాలం దిగ్విజయంగా పూర్తిచేసుకుంటున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారితోపాటు మరో ఏడుగురు ముఖ్యమంత్రులు: పేమా ఖాండూ, ప్రమోద్ సావంత్, హేమంత్ సొరేన్, కాన్రాడ్ సంగ్మా, యోగీ ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామీ, భగవంత్ సింగ్ మాన్ (వరుసగా అరుణాచల్ ప్రదేశ్, గోవా, ఝార ండ్, ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ రాష్ట్రాల సీఎంలు).

1960ల్లో జన్మించిన ముఖ్యమంత్రులే ఎక్కువ మంది (11)
1940లు, 1950లు, 1970ల్లో పుట్టిన ముఖ్యమంత్రుల సంఖ్యతో పోల్చితే 1960ల్లో జన్మించిన ప్రస్తుత సీఎంలు ఎక్కువ మంది ఉన్నారు. దేశ నిర్మాణం వేగం పుంజుకోవడం మొదలైన 1960ల్లో పుట్టిన ముఖ్యమంత్రులు ఇప్పుడు 11 మంది ఉన్నారు. కేంద్రపాలిత ప్రాంతమైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తోపాటు ఇలాంటి ముఖ్యమత్రులు: ఎనుముల రేవంత్ రెడ్డి, హిమంత బిశ్వశర్మ, భూపేంద్రపటేల్, సుఖ్వీందర్ సింగ్ సుక్కూ, మోహన్ యాదవ్, ఏక్ నాథ్ శిందే, ఎన్,బీరేంద్రసింగ్, భజన్ లాల్ శర్మ (ప్రమాణం చేయాలి), ప్రేంసింగ్ తమాంగ్, విష్ణుదేవ్ సాయ్ (వరుసగా తెలంగాణ, అస్సాం, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, రాజస్తాన్, సిక్కిం, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల సీఎంలు). ఇక స్వాతంత్ర్యం వచ్చిన కొద్ది సంవత్సరాలకు అంటే 1950ల్లో జన్మించిన నేతలు ముఖ్యమంత్రులుగా ఏడుగురు ఉన్నారు. ఈ తరహా ముఖ్యమంత్రుల్లో వయసులో అందరికన్నా పెద్ద కేంద్రపాలితప్రాంతమైన పుదుచ్చేరి సీఎం ఎన్.రంగస్వామి (1950 ఆగస్ట్ 4). ఇలా 1950ల్లో జన్మించిన మిగిలిన సీఎంలు: నెయిఫియూ రియో, నితీశ్ కుమార్, మనోహర్ లాల్ ఖట్టర్, ఎంకే స్టాలిన్, మాణిక్ సాహా, మమతా బెనర్జీ (వీరు వరుసగా నాగాలాండ్, బిహార్, హరియాణా, తమిళనాడు, త్రిపుర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల సీఎంలు). ఇక భవిష్యత్తులో 1980ల్లో జన్మించిన నాయకులు కొన్ని రాష్ట్రాల్లోనైనా ముఖ్యమంత్రి పదవి చేపట్టే రాజకీయ పరిస్థితులు దేశవ్యాప్తంగా కనిపిస్తున్నాయి. నవంబర్ చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన రాజస్తాన్ సీఎం పదవికి బీజేపీ యువ ఎంపీ మహంత్ బాలక్ నాథ్ పేరు కూడా మొదట పరిశీలనలో ఉందని వార్తలొచ్చిన విషయం తెలిసిందే. 1984లో జన్మించిన బాలక్ నాథ్ కిందటి పార్లమెంటు ఎన్నికల్లో అలవర్ స్థానం నుంచి బీజేపీ టికెట్‌పై మొదటిసారి ఎన్నికయ్యారు. చదువుకున్న యువకులు 30 ఏళ్లు నిండకుండానే రాజకీయాల్లో ప్రవేశిస్తున్న కారణంగా రాష్ట్రాల ముఖ్యమంత్రుల సగటు వయసు తగ్గుతోందని గణాంకాలు చెబుతున్నాయి.

– వి.విజయసాయిరెడ్డి
(రాజ్యసభ సభ్యులు)

2bhk Apartments at just INR 35lakhs in Mangalagiri area. Call 9440662699

ఎంటీఎంసీ కార్పొరేషన్ లో జనన-మరణ ధృవీకరణ పత్రాల కోసం ముప్ప తిప్పలు.
- కొర్రీలతో  కాలయాపన
-దరఖాస్తులో తప్పులు ఉన్నాయని.... సైట్ పని చేయడంలేదని తరచూ సమాధానం చెప్పి దరఖాస్తు దారులను కాళ్లరిగేలా తిప్పుకుంటున్న సిబ్బంది.

2bhk Apartments at just INR 35lakhs in Mangalagiri area. Call 9440662699

# రాహుల్ గాంధీ, మోడీని ఛాలెంజ్ చేయగలుగుతారా?





**రాజధాని వార్తలు, డెస్క్:** రాహుల్ గాంధీ నాయకత్వ పాత్ర పోషించినప్పుడల్లా కాంగ్రెస్ పార్టీ తక్కువ విజయాలు, ఎక్కువ అపజయాలు చూసింది. మరో ఆరు నెలల్లో 2024 లోక్‌సభ ఎన్నికలు రానున్నాయి. మరి రాహుల్ గాంధీ, మోడీని ఛాలెంజ్ చేయగలుగుతారా?

దీనిపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యుడు. తన పాత్ర ఏమిటనేది రాహులే నిర్ణయించుకోవాలన్నారు.

" 2024లో ఇండియా కూటమికి తానే ముఖచిత్రంగా ఉండాలా, లేక ప్రచారానికి పరిమితమవ్వాలా అనేది ఆయనే నిర్ణయించుకోవాలి. ఆయనేం చేరుకోవడానికి ప్రయత్నిస్తున్నావనేది చాలా ముఖ్యం. అదేమిటో కూడా మనకు చెప్పాలి. 2019లో రాహుల్ గాంధీ ప్రధాని అభ్యర్థా, కాదా అనే విషయంలో బోలెడంత గందరగోళం నడుస్తోందని' కార్యకర్తు చెబుతున్నారు.

తరువాత ఏం చేయాలనే విషయంపై కాంగ్రెస్ సమీక్షించుకోవాలి. క్షేత్రస్థాయిలో పరిస్థితులు మోడీ తనకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. రాహుల్ మరింత చురుకుగా ఉండాలి అని పార్టీ కోరుకుంటోంది.

"ఈ రోజు గురించి మాట్లాడుకుంటే ప్రధాని మోడీకి రాహుల్ గాంధీ సమవుజ్జీ కారు. ఆయన నరేంద్ర మోడీని ఎదుర్కోవడం చాలా కష్టం. రేపు ఆయన నరేంద్ర మోదీకి పోటీ అవుతారో లేదో ఇప్పుడు చెప్పలేం. అలాగని నాలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓటమిని రాహుల్ ఓటమిగా చెప్పలేం. తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు కేసీఆర్ అహంకారం వల్ల వచ్చింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని నడిపిస్తున్న తీరు బావుంది. ప్రజలు మార్పు కోరుకోగానే వెంటనే కాంగ్రెస్‌ను ఎన్నుకున్నారు" అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ ఇమేజ్‌ను మార్చివేసిందని విశ్లేషకులు నమ్ముతున్నారు. ఆయనను ఓ కష్టపడే, సీరియస్ రాజకీయ నాయకుడిగా ఈ యాత్ర మార్చివేసింది అని వారు చెప్పారు. ఆయన మోడీ ప్రభుత్వాన్ని అదానీ వ్యవహారం నుంచి చైనా వ్యవహారం దాకా ఇరకాటంలో పెట్టగలుగుతున్నారు.
ఈ మధ్యలో కాంగ్రెస్ పార్టీ హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకల్లో గెలిచింది. ఇండియా కూటమి ఏర్పాటైంది. ఈ కూటమి సమావేశంలో ప్రతిపక్ష నేతలు కూడా రాహుల్ గాంధీని సీరియస్‌గా తీసుకున్నట్టు కనిపించింది.

దీన్నిబట్టి చూస్తే రాహుల్ గాంధీ స్థాయి క్రమంగా పెరుగుతోంది. కానీ హిందీ బెల్ట్‌లోని అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా దెబ్బతింది. ఇది రాహుల్ గాంధీ స్థాయికి పెద్ద దెబ్బ. ఇప్పుడు వారి ప్రణాళికను సరికొత్తగా రచించుకోవాల్సిన అవసరం ఉంది అని రాజకీయ అనుభవజ్నులు చెబుతున్నారు.

## రైళ్లను పునరుద్ధరించాలని కేంద్ర ఆర్థికమంత్రికి విజ్ఞప్తి

కొవ్వూరు: కరోనా సమయంలో లాక్ డౌన్ దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో భాగంగా కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత కోరారు.

శనివారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న నిర్మలా సీతారామన్ ను విజయవాడలో కలిసి ఈ మేరకు ఆయా రైళ్ల వివరాలను ప్రత్యేక లేఖ ద్వారా ఆమె దృష్టికి తీసుకెళ్లారు.

కొవ్వూరు రైల్వేస్టేషన్ లో రెగ్యులర్‌గా నిలుపుదల చేయవలసిన రైళ్లను నిలుపుదల చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. హైదరాబాద్, మద్రాసు, బెంగుళూరు, తిరుపతి వెళ్లే ప్రయాణికులు రైళ్లు నిలుపుదల చేయకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని, వ్యయ ప్రయాసలకు గురై రాజమహేంద్రవరం వెళ్లి రైళ్లు ఎక్కవలసి వస్తుందన్నారు. ప్రజలశేయస్సు దృష్ట్యా కొవ్వూరు స్టేషన్‌లో కొవిడ్ కారణంగా రద్దుచేసిన రైళ్లను పునరుద్ధరించాలని కోరారు.

సదరు విజ్ఞప్తిని కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి కొవ్వూరు నియోజకవర్గ ప్రజల ఇబ్బందులను తొలగించాలని నిర్మలా సీతారామన్ ను హెూంమంత్రి తానేటి వనిత కోరారు. కొవ్వూరు రైల్వేస్టేషన్ కొవ్వూరు, పోలవరం, గోపాలపురం మొత్తం మూడు నియోజకవర్గాల్లోని ప్రజలకు అందుబాటులో ఉంటుందని వివరించారు. కరోనా లాక్ డౌన్ అనంతరం 4 రైళ్లను మాత్రమే పునరుద్దరించారని.. మరో 9 రైళ్లను పునరుద్దరించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. కొవ్వూరులో పునరుద్దరించాల్సిన రైళ్ల జాబితాను అందజేశారు.

పునరుద్దరించాల్సిన రైళ్లలో విజయవాడ వైపు, విశాఖపట్నం వైపు తిరిగే రైళ్లున్నాయి. తిరుమల ఎక్స్ ప్రెస్ (17488, 17487), సర్కార్ ఎక్స్ ప్రెస్ (17644, 17643), బొకారో ఎక్స్ ప్రెస్ (13351, 13352), కాకినాడ-తిరుపతి ఎక్స్ ప్రెస్ (17250, 17249), సింహాద్రి ఎక్స్ ప్రెస్ (17240, 17239), తిరుపతి-పూరి ఎక్స్ ప్రెస్ (17479, 17480), మచిలీపట్నం-విశాఖపట్నం ఎక్స్ ప్రెస్ (17220, 17219), రాయగడ-గుంటూరు ఎక్స్ ప్రెస్ (17244, 17243), బిలాస్ పూర్ ఎక్స్ ప్రెస్ (17482, 17481) రైళ్లకు కొవ్వూరు రైల్వేస్టేషన్ లో ఆగేవిధంగా పునరుద్దరించాలని హెూంమంత్రి అందజేసిన లేఖలో పేర్కొన్నారు.

హెూంమంత్రి విజ్ఞప్తి పై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. కొవ్వూరు రైల్వే స్టేషన్లో రైళ్లు నిలుపుదల పునరుద్ధరణకు తన వంతు కృషి చేస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు.

## 10 క్వింటాళ్ల బియ్యం పట్టివేత

- ఆటోలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న సంఘటన

- మంగళగిరి -తాడేపల్లి కార్పోరేషన్ పరిధి పెదవడ్లపూడి లో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

మంగళగిరి-తాడేపల్లి కార్పోరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో లబ్ధిదారుల వద్ద నుంచి కిలో రూ.10/-చొప్పున కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని పెదవడ్లపూడి మీదుగా రేపల్లె చేపల చెరువులకు అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ నేపధ్యంలో పక్కా సమాచారం అందుకున్న మంగళగిరి రూరల్ ఎస్ఐ క్రాంతి కిరణ్ తన సిబ్బందితో అక్రమంగా ఆటోలో తరలిస్తున్న 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసారు. రేషన్ బియ్యం లోడు ఆటోను రూరల్ స్టేషన్ కు తరలించి డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### తీవ్ర అవస్థలు పడుతున్న ద్వీ చక్ర వాహనా దారులు

- జాతీయ రహదారులపై (హైవే లపై) దుమ్ము దూళితో తీవ్ర అవస్థలు పడుతున్న ద్వీ చక్ర వాహనా దారులు

- సరైన మెయింటినన్స్ లేకపోవటంతో ఈ ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్న వాహనఛోదకులు రోడ్డు టాక్స్ రూపంలో వసుళ్ళలో ముందుండే రోడ్డు రవాణా శాఖ అధికారుల కళ్ళకు ఇవి కనిపించటం లేదా ?

- కళ్ళల్లో దుమ్ము పడిన సమయంలో ఏదైనా జరిగితే ఆ వాహన దారుల కుటుంబ సభ్యుల బాగోగులు ఈ పనిచేయని అధికారులు, టోల్ ఫీ వసూళ్ళ రాజాలు చూస్తారా అంటు ప్రశ్నిస్తున్నారు

- పద్దతి మార్చుకోక పోతే ఇలాగే ఉండి ఏదైనా ప్రమాదం జరిగితే సదరు శాఖ లపై, టోల్ టీ వసూలు చేసే వారిపై ప్రత్యక్ష ఆందోళనతో పాటు హైకోర్టు ను ఆశ్రయింస్తామంటు హెచ్చరిస్తున్న తాడేపల్లి, మంగళగిరి ద్వీ చక్ర వాహనదారులు పోలీస్ శాఖ అధికారులు కూడా సదరు భాద్యులపై ఉక్కుపాదం మోపాలని ప్రార్థిస్తున్నారు. లేని పక్షంలో వారిని కూడా భాద్యులను చేసేందుకు ఉమ్మడి కార్యాచరణ చేస్తామంటున్నారు

### భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి

మంగళగిరి: నగరంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 22,23, తేదీల్లో నిర్వహించనున్న ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు లు అధికారులకు సూచించారు. మంగళవారం దిగువ సన్నిధి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన ఆవరణలో ముక్కోటి ఏకాదశి వాల్ పోస్టర్లు, ఆహ్వాన పత్రికలను వారు ఆవిష్కరించి అనంతరం ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు లు మాట్లాడుతూ... ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈనెల 23వ తేదీన స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం, శంకు తీర్థానికి రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం ఎగువ, దిగువ సన్నిధిల్లో ఎంపిక చేసిన ప్రాంతాల్లో తాత్కాలిక క్లాక్ రూమ్ లతో పాటు యూపీహెచ్ వైద్యులతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు అవసరమైన మేరకు తాత్కాలిక టాయిలెట్లను ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ సరఫరా లో ఎటువంటి అవాంతరాలు కలుగకుండా చూడాలన్నారు. స్వామి వారి దర్శనం కోసం తరలివచ్చే భక్తులకు చాలినన్ని క్యూలైన్లతో పాటు దివ్యాంగులకు, సీనియర్ సిటిజన్స్ కు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు.




## ప్రభుత్వ పాఠశాలల్లో సోలార్ వెలుగులు...

**రాజధాని వార్తలు, హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో సోలార్ లైట్లు వెలగబోతున్నాయి. సుమారు 6,490 ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాల్లో సోలార్ కనెక్షన్లు ఇవ్వబోతున్నారు. ఇందుకోసం విద్యాశాఖ అనుమతులిచ్చింది. జిల్లాపరిషత్, మండల పరిషత్ , మోడల్ స్కూల్స్, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాల్లో సోలార్ ప్యానెళ్లను అమర్చుతారు.

ఇందుకోసం 2023-24 సంవత్సరానికి గాను గ్రామీణాభివద్ధి కోసం నాబార్డ్ నుంచి రూ.289.25 కోట్లను రుణంగా తీసుకుంటోంది. మోడల్, కేంద్రీయ విద్యాలయాల్లో 10 కిలోవాట్లు, జెడ్పీహెచ్, ఎంపీపీ స్కూళ్లలో 5 కిలోవాట్ల సోలార్ జనరేటింగ్ పానెళ్లను అమర్చుతారు. కిలోవాట్ సౌరవిద్యుత్ ఉత్పత్తి చేసేందుకు సుమారు రూ. 1 లక్ష ఖర్చవుతుందని అంచనా వేశారు. పాఠశాలలు ఉపయోగించుకోగా, మిగిలిన విద్యుత్ ను డిస్కంలకు అమ్ముతారు.

బీఆర్ ఎస్ ప్రభుత్వం మన ఊరు- మన బడి కార్యక్రమం నిర్వహించింది. దీనిలో భాగంగా 11 జిల్లాల్లోని 1,521 స్కూళ్లలో 2 కిలోవాట్ల సోలార్ ప్యానెళ్లను రూ. 32 కోట్లతో ఏర్పాటు చేసింది. ప్రస్తుతం అవి 3,072కిలోవాట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నాయి. దీంతో తెలంగాణలో విద్యుత్ బిల్లులు 50 శాతం తగ్గే అవకాశం ఉంది.

## సీఎం క్యాంపు ఆఫీసు కానుందా... ?

మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్ మెంట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ లోని వివేకానంద బ్లాక్ ను సీఎం క్యాంపు ఆఫీసుగా చేసుకునే అవకాశం ఎంత వరకు ఉందో త్వరలో తెలియనుంది. 30 ఎకరాల్లో విస్తరించిన ఈ భవనాల్లో మంజీర, గోదావరి, వివేకానంద బ్లాకులు ఉన్నాయి. ప్రస్తుతం వివేకానంద బ్లాకును యోగా క్లాసులు, జిమ్ నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ బ్లాకును పంచాయతీ రాజ్ , రూరల్ డెవలప్ మెంట్ మంత్రి సీతక్క, సీనియర్ అధికారులతో కలసి సందర్శించారు. ఇందులో రెండు ఫ్లోర్లు పెద్ద హాల్స్ , రూములు ఉన్నాయి. క్యాంపు ఆఫీసుగా వినియోగించుకునేందుకు సాధ్యాసాధ్యాలను, మరీ ముఖ్యంగా సెక్యూరిటీ పై అభిప్రాయాలను తెలపాల్సిందిగా ఆయన అధికారులను కోరారు. జూబ్లీ హిల్స్ లోని పెద్దమ్మతల్లి గుడికి దగ్గరగా ఉన్న ఆయన సొంత ఇంటికి కూడా %వీజ=ూ=ణ% దగ్గరగా ఉండటం ఒక కారణం. ఈ భవనం పక్కనే మెగాస్టార్ చిరంజీవి ఇల్లు కూడా ఉంది.

rajadhanivartalu.com
9440662699

## రైతాంగాన్ని ఆదుకోండి

■ పంట నష్టం అంచనకు వచ్చిన కేంద్ర బృందానికి టీడీపీ నేతల వినతి

మిచౌంగ్ తుపాను ధాటికి రాష్ట్రంలో జరిగిన పంట నష్టం అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృందం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలో పర్యటించింది. వర్షాలకు తడిచిపోయిన పంటను పరిశీలించారు. రైతుల్ని ఆదుకోవడంలో అధికారులు ఉదారంగా వ్యవహరించాలని తెలుగుదేశం పార్టీ నేతలు కోరారు. ఈ మేరకు కేంద్ర బృందాన్ని కలిసి వినతిపత్రం అందించారు. దెబ్బతిన్న పంటలను దగ్గరుండి అధికారులకు చూపించారు. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకోవాలని విన్నవించారు.

కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలంలో మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, నియోజవర్గ ఇంచార్జ్‌లు దెబ్బతిన్న పంటలను చూపించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, తంగిరాల సౌమ్య, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వేముల శివాజీ తదితరులు పాల్గొన్నారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లిలో పర్యటించిన కేంద్ర బృందాన్ని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ వేగేశన నరేంద్ర ఆధ్వర్యంలో పంటలను చూపించారు. రైతులను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని, మీరైనా రైతాంగాన్ని కాపాడాలని వినతిపత్రం అందజేశారు.

# మహిళాగ్రహాన్ని చవిచూస్తాడు...

■ అంగన్ వాడీ సిబ్బంది ఆవేదన గ్రహించి, వారికిచ్చిన హామీలు నెరవేర్చకుంటే జగన్ రెడ్డి మహాశక్తుల్లా మారిన మహిళాగ్రహాన్ని చవిచూస్తాడు

■ జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ అంగన్ వాడీ సిబ్బంది రోడ్డెక్కితే వైసీపీనేతలు ఒళ్లు కొవ్వెక్కి పిచ్చికూతలు కూస్తున్నారు.
■ బొబ్బిలి వైసీపీ ఎమ్మెల్యే చిన అప్పలనాయుడు అంగన్ వాడీ సిబ్బందిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి నోరు విప్పాలి.
■ అప్పల నాయుడు తప్పు ఒప్పుకొని తక్షణమే అంగన్ వాడీ సిబ్బందికి బహిరంగ క్షమాపణ చెప్పాలి. లేకుంటే అంగన్ వాడీ సిబ్బందితో అప్పల నాయుడు ఇల్లు ముట్టడించి అతనికి బుద్ధిచెబుతాం.
■ చంద్రబాబు అంగన్ వాడీ సిబ్బంది జీతాలు పెంచితే జగన్ రెడ్డి తానేదో వారిని ఉద్ధరించినట్టు నిస్సిగ్గుగా సాక్షి మీడియాలో ప్రచారం చేసుకుంటున్నాడు.
■ ముఖ్యమంత్రికి వాస్తవాలు తెలియాలంటే టీడీపీప్రభుత్వం 2018లో ఇచ్చిన జీవోనెం-18 చూడాలి.
■ అంగన్ వాడీ కార్యకర్తల జీతాన్ని రూ.4,200 నుంచి రూ.10,500లకు హెల్పర్ల జీతాన్ని రూ.2,950 నుంచి రూ.6 వేలకు పెంచింది చంద్రబాబే.
■ జగన్ రెడ్డి ఈ నాలుగున్నరేళ్లలో అంగన్ వాడీ సిబ్బందికి ముష్టి వేసినట్టు రూ.1000లు పెంచి, వారిపై ఎన్నడూ లేనంత పనిభారం మోపాడు.

■ ఆచంట సునీత (టీడీపీ అంగన్ వాడీ, డ్వాక్రాసాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు)

మంగళగిరి: అంగన్ వాడీ సిబ్బంది నిరవధిక సమ్మెకు టీడీపీ అంగన్ వాడీ, ట్రేడ్ యూనియన్ విభాగాలు సంపూర్ణ మద్ధతు ప్రకటించాయని, జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవే ర్చాలని డిమాండ్ చేస్తూ, తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్ వాడీ సిబ్బంది గతంలో ఎన్నోసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారని, కానీ ఏనాడూ జగన్ రెడ్డి వారి ఆవేదనను పట్టించుకున్న పాపాన పోలేదని టీడీపీ అంగన్ వాడీ, డ్వాక్రాసాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత తెలి పారు.

“ తాను అధికారంలోకి రాగానే తెలంగాణ కంటే మిన్నగా అంగన్ వాడీ సిబ్బంది జీతాలు పెంచుతానని, రిటైర్మెంట్ ప్రయోజనాలతో పాటు ఇతర బెనిఫిట్స్ అన్నీ అందిస్తానని జగన్ రెడ్డి బూటకపు హామీలిచ్చాడు. కానీ ఈ నాలుగున్నరేళ్లలో జగన్ రెడ్డిగానీ, సంబంధిత శాఖా మంత్రిగానీ ఒక్కరోజు కూడా అంగన్ వాడీ సిబ్బందితో మాట్లాడింది లేదు. ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రి తమకు తీరని అన్యాయం చేశారన్న ఆగ్రహంతోనే అంగన్ వాడీ సిబ్బంది రోడ్డెక్కారు.

ప్రజల సొమ్ము తిని ఒళ్లు కొవ్వెక్కి అంగన్ వాడీ సిబ్బందిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ ఎమ్మెల్యే చిన అప్పల నాయుడు తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలి. లేకుంటే అతని ఇంటిని ముట్టడించి, తగిన విధంగా బుద్ధిచెబుతాం

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షా20వేల మంది అంగన్ వాడీ సిబ్బంది 12వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడితే, ఈ ప్రభుత్వం, మంత్రులు, వైసీపీఎమ్మెల్యేలు పిచ్చికూతలు కూస్తున్నారు. అంగన్ వాడీ సిబ్బంది ఆవేదన గ్రహించకుండా, వారిసమస్యలపై దృష్టి సారించకుండా ఒళ్లు బలిసి రోడ్లెక్కారని నోరుపారేసుకుంటున్నారు. బొబ్బి లి వైసీపీ ఎమ్మెల్యే చిన అప్పలనాయుడు అంగన్ వాడీ సిబ్బందిని ఉద్దేశిం చి చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజానికే మాయని మచ్చ. ఒళ్లు బలిసింది కష్టపడి పని చేసే అంగన్ వాడీ సిబ్బందికి కాదు.. ముఖ్యమంత్రి, మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యే లకేనని వారు తెలుసుకోవాలి. ప్రజలసొమ్ము తిని ఒళ్లు కొవ్వెక్కి మాట్లాడుతున్న చిన అప్పలనాయుడు లాంటి వైసీపీ ప్రజాప్రతినిధులు, మంత్రులందరికీ అంగన్ వాడీ సిబ్బంది తగిన బుద్ధి చెప్పి తీరతారు. అప్పల నాయుడు తక్షణమే అంగన్ వాడీ సిబ్బందికి క్షమాపణ చెప్పకపోతే ఆయన ఇంటిని ముట్టడించి, ఆయనకు అంగన్ వాడీ విభాగం సత్తా ఏమిటో చూపిస్తాం.

అంగన్ వాడీ కార్యకర్తలు.. హెల్పర్ల జీతాలను చంద్రబాబు రూ.4,200 నుంచి రూ.10వేలకు, రూ.2,950 నుంచి రూ.6వేలకు పెంచితే.. తానేదో వారిని ఉద్ధరించినట్టు సాక్షి మీడియాలో జగన్ రెడ్డి ప్రచారం చేసుకుంటున్నాడు
ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్ నుంచి బయటకు వచ్చి, పరదాల తొలగించి అంగన్ వాడీ సిబ్బంది ఆవేదన ఏమిటో తెలుసుకుంటే వారి కష్టాలు ఏమిటో తెలుస్తాయి. కలెక్టరేట్లు, ఎమ్మార్వో కార్యాలయాల ముందు ఎండను లెక్కచేయ కుండా పసిపిల్లలతో సమ్మె చేస్తున్నవారితో మాట్లాడితే ఈ ముఖ్యమంత్రికి తాను వారికేం చేశాడో, ఎంత వంచించాడో తెలుస్తుంది. జగన్ రెడ్డి తానే అంగన్ వాడీ సిబ్బంది జీతాలు పెంచినట్టు తన అవినీతిపత్రిక సాక్షిలో విషప్రచారం చేసుకుంటు న్నాడు. స్త్రీ శిశు సంక్షేమ శాఖపై జగన్ రెడ్డి సమీక్ష చేస్తే ఆయనకు వాస్తవాలు బోధపడతాయి.
రూ.4200 ఉన్న అంగన్ వాడీ కార్యకర్తల జీతాల్ని రూ.10,500 లకు పెంచింది చంద్రబాబునాయుడు కాదా? రూ.2950లు జీతం తీసుకుంటున్న అంగన్ వాడీ హెల్పర్ల జీతాన్ని రూ.6వేలకు పెంచింది టీడీపీప్రభుత్వం కాదా? జగన్ రెడ్డికి వాస్తవాలు తెలియకపోతే టీడీపీప్రభుత్వం 2018లో ఇచ్చిన జీవో నెం-18ను ఆయన ముందు ఉంచుతాం. అంగన్ వాడీ కార్యకర్తల జీతం చంద్రబా బు రూ.10,500లకు పెంచితే జగన్ రెడ్డి ఈ నాలుగున్నరేళ్లలో వాళ్లకు రూ.1000ల ముష్టి వేసి, అంతా తానే ఉద్ధరించానని సిగ్గులేకుండా ప్రచారం చేసు కుంటున్నాడు. అంగన్ వాడీ సిబ్బందిని మోసగించడం జగన్ రెడ్డి తరం కాదు.

అంగన్ వాడీ కేంద్రాలకు నాణ్యమైన ఆహారం అందించలేని అసమర్థుడు జగన్ రెడ్డి

అంగన్ వాడీ సిబ్బందికి ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చని జగన్ రెడ్డి.. చివరకు వారిపై ఎన్నడూలేనంతగా పనిభారం మోపాడు. అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణ కు అవసరమైన నిధులుకూడా ఇవ్వకుండా వారిని వేధిస్తున్నాడు. వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవీ ఇవ్వకుండా రోడ్డునపడేట్టు చేశాడు. టీడీపీ ప్రభుత్వం అంగన్ వాడీ సిబ్బందికి అన్ని రకాల పథకాలు అందిస్తే, జగన్ రెడ్డి వాటన్నింటినీ ఎత్తేసి కేవలం రూ.1000లు పెంచి ఉద్ధరించానని చెప్పుకుంటు న్నాడు. కనీసం అంగన్ వాడీ సిబ్బందికి ప్రయాణభత్యం కూడా ఇవ్వకుండా వారిని నిత్యం సమీక్షల పేరుతో వేధిస్తున్నారు. అంగన్ వాడీ కేంద్రాలకు నాణ్యమైన ఆహారపదార్థాలు కూడా అందించలేని దుస్థితిలో ఈ ముఖ్యమంత్రి ఉన్నాడు. ఈ ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాలకు అందిస్తున్న ఆహారంలో పాము కళేబరాలున్న ఖర్జూరాలు, పురుగులుపట్టిన బియ్యం, రాగిపిండి, కుళ్లిపోయిన గుడ్లు, కాలపరిమితి ముగిసిన పాలప్యాకెట్లు ఇవీ. ఇలాంటి ఆహారం తిని చిన్నారులు.. మహిళలు బతకాలా అని జగన్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాం.

పనితీరు కోసం పిచ్చిపిచ్చి యాప్ లు.. వైసీపీ నేతల వేధింపులు... అధికారుల అర్థంపర్థం సమీక్షలతో అంగన్ వాడీ సిబ్బందిని ఈ ప్రభుత్వం వేపుకుతింటున్నది


టీడీపీప్రభుత్వం అంగన్ వాడీ సిబ్బంది పనితీరుకి సంబంధించి గతంలో ఒకే ఒక యాప్ ఏర్పాటుచేసి, వారి దైనందిన కార్యకలాపాలను దానిలో నమోదు చేయించేది. కానీ జగన్ రెడ్డి వచ్చాక పిచ్చిపిచ్చి యాప్ లన్నీ పెట్టి, వారికి పనిభారం పెంచాడు. అంగన్ వాడీ సిబ్బందిని స్వేచ్ఛగా పనిచేసుకోనివ్వకుండా వారిపై వాలంటీర్లు, వైసీపీనేతల పెత్తనాన్ని రుద్దాడు. హనుమాయమ్మ అనే అంగన్ వాడీ హెల్పర్ ని వైసీపీనేత ట్రాక్టర్ తో తొక్కించి చంపితే నిందితుడిని ఈ ముఖ్య మంత్రి శిక్షించలేదు. కనీసం మృతురాలి కుటుంబాన్ని కూడా పరామర్శించలేదు. అంగన్ వాడీ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేకపోతే సిబ్బందిని వేధించడం ఈ ముఖ్యమంత్రికి, ఈ ప్రభుత్వానికే చెల్లింది. మెనూ ఛార్జీలు, గ్యాస్ సిలిండర్ల బిల్లులు, కరెంట్ బిల్లుల తాలూకా సొమ్ము ఏవీ అంగన్ వాడీ కేంద్రాలకు ఈ ప్రభుత్వం చెల్లించడంలేదు. సిబ్బంది జీతాలు కూడా నెలనెలా సక్రమంగా ఇవ్వడం లేదు. ఈ విధంగా తమను జగన్ రెడ్డి వేధిస్తున్నాడన్న బాధతోనే మూడు రోజులుగా లక్షమంది అంగన్ వాడీ సిబ్బంది రోడ్లెక్కి రోదిస్తున్నారు. టీడీ పీ ప్రభుత్వంలో అంగన్ వాడీ సిబ్బందికి పెంచిన జీతాలు, కేంద్రాల నిర్వహణకు అందించిన నిధులు, సిబ్బందికి అందించిన సంక్షేమ పథకాలు తప్ప, జగన్ రెడ్డి హయాంలో వారికి పైసాలబ్ధి అందలేదు. అంగన్ వాడీ సిబ్బంది...ఆశావర్కర్లు.. సహా రాష్ట్రంలోని మహిళలందరూ జగన్ రెడ్డిని గద్దె దింపడానికి మహాశక్తుల్లా మారబోతున్నారు.” అని ఆచంట సునీత హెచ్చరించారు.

rajadhanivartalu.com
9440662699



డీప్‌ఫేక్ బారిన ప్రియాంకచోప్రా!

మళ్లీ భర్త విఘ్నేశ్ శివన్ డైరెక్షన్‌లో నయనతార!



'హనుమాన్' ట్రైలర్ తేదీ వచ్చేసింది!

S RICE TRADERS
Vijayawada
9849741984

# RAJADHNI CLASSFIED Ad. Call
9440662699, www.rajadhanivartalu.com

● యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

● ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

● యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

● విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

● కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

New Sneha Builders & Developers, Kurnool,AP
9440662699

● అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
డా.యం.ఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

● చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

● డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

● శాస్త్రి బామ్ ఆయిర్
మంగళగిరి
7999959999

● రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

● వీడియో షూటింగ్
హరీష్
9666643567

● యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

● గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

● మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

● ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

● జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్
9394139239
8143444459

● ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

● ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ
మంగళగిరి
040-40038590

● ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

● చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

● ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం
0866-2452129

● ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

● యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్
001-2489965595

● శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

● పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

● ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

● సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్
08645-275239

● ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

● డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

● నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

● అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

● ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

● రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

● కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

● జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

● శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

● జ్ఞానానందం
ఐనవోలు చర్చ్
8790878542

● Centuriaon University
Rollavaka , AP
9840015963

● NOVOTEL
VIJAYAWADA
0866-6688999

● Crystal Constructions GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment, Mangalagiri
9440662699

● అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

● SPRITS Colleges
Kadapa
9848664650

● Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

● Bismilla Biryani Point
Tadepalli
6300096288

● VIVA School
Nambur
0866 668 8999

● K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

● Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

● Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

● Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

● Hotel Ilapuram
Vijayawada
0866-2575251

● IVY Overseas
Vijayawada
73375 55680

● AICA Events
9133133688

● Lemontree Premier
Vijayawada
0866-6919999

● Manipal Hospitals
Vijayawada
0866-2469700

● Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

● REDEFINE HR
CHENNAI
9440 63553

● Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

● Rushad Opticals
Mangalagiri
99667 87654

● Madeena Trading Company
Vijayawada
9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan